

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 12, జనవరి 2024 8 పేజీలు

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జి.ఈశ్వరయ్య ఎన్నికపై సిపిఐ హర్షం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కడప జిల్లాకు చెందిన జి. ఈశ్వరయ్య ఎన్నిక పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి. ఈశ్వరయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనేక పర్యాయాలు విద్యారంగ సమస్యల పైన, హైస్కూల్, హాస్టల్, టెక్నికల్, ప్రొఫెషనల్, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై సమస్యల పోరాటాలు నిర్వహించి విజయం సాధించడంలో క్రియాశీలకంగా పని చేశారన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిరుద్యోగ సమస్యపై ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. సిపిఐ కడప జిల్లా కార్యదర్శిగా ప్రజా సమస్యలపై అనునిత్యం అవిశ్రాంత పోరాటాలు నిర్వహించారన్నారు. సాగుభూమి కోసం, ఇళ్ల స్థలాల కోసం, మౌలిక సదుపాయాల కోసం, నీటిపారుదల ప్రాజెక్టుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. కోట్ల విలువ చేసే పాత రిమ్స్ పరిరక్షణ కోసం, భూ కబ్జాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 1,25,000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే బ్రాహ్మణి స్థానంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో చేర్చేంతవరకు పార్టీలకతీతంగా జిల్లా వ్యాప్తం గా ప్రజా పోరాటంగా నడపడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. కరువు వలసలు ఆత్మహత్యల విముక్తికి కృష్ణా జలాల మళ్లింపే ఏకైక శరణ్యమని సాగిన పోరా టంలో, పారిశ్రామిక అభివృద్ధి, సమగ్ర అభివృద్ధి కోసం పాలక ప్రభుత్వాలపై సమర

-2లో

పారదర్శక ఓటర్ల జాబితాకు కృషి చేయాలి

జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో పారదర్శకంగా జాబితా రూపొందించడానికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలలో లక్ష్యాలను సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం విజయవాడ సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సార్వత్రిక ఎన్నికలు, వైద్య ఆరోగ్యం, కుటుంబం సంక్షేమ%శీ%, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, మహిళా శిశు సంక్షేమం, మూడవ దశ రీ సర్వే, ఇనామ్ మరియు అసైన్డ్ భూములు, హౌసింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి సమీక్షించారు. రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డి ఆర్ ఓ సత్యనారాయణ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జేసి మాట్లాడు తూ... ఓటరు జాబితా సవరణలో భాగంగా అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. బిఎల్ఓ, ఈఆర్ఓ లాగిన్ లో ఏడు రోజులు పైబడిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచిం చారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ క్యాంపులను పట్టిష్టంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఉపాధి హామీలో నరేగా లక్ష్యాలను పూర్తి చేయాలని, మూడో దశ రీ సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇనామ్, అసైన్డ్ భూములు, హౌసింగ్ తదితర అంశాల లక్ష్యాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు : జిల్లాలో అర్హులైన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాలులో... ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు

-2లో

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో...

ఇండియా కూటమిని గెలిపించండి

సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి లో జరిగిన సిపిఐ పార్టీ ప్రజాసంఘాల విస్తృత సాయి సమావేశం కామ్రేడ్ జక్కుల వెంకటేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు మాట్లాడుతు దేశంలో బిజెపి ని రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వాలను ఓడించి ప్రజాస్వామ్య లౌకిక శక్తుల ను గెలిపించడానికి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అందుకొరకు పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు అలుపెరుగక పరిశ్రమించాలన్నారు. తిరిగి ఈ దుష్ట శక్తులు అధికారానికి వస్తే సామాన్య ప్రజల పరిస్థితి అధోగతే అన్నారు.మొత్తం దేశాన్ని కార్పొరేట్ల పరం చేసేస్తారన్నారు. మతోన్మాద శక్తులు విజృంభిస్తాయన్నారు. కావున లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించట ద్వారానే దేశ భవిష్యత్తు ముందుకు పోతుందన్నారు. ముఖ్యంగా మైనార్టీలు దళితులు మహిళలు ఈ ప్రమాదాన్ని గుర్తించక పోతే రాజ్యాంగం స్థానంలో మనకు మనుధర్మ పాలన సాగిస్తారన్నారు. ఈ సమావేశంలో రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వెంకటేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి ఒక్క అవకాశమివ్వండి: బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం టిడిపి ఒక్క అవకాశమివ్వాలని టిడిపి పులివెందుల అసెంబ్లీ ఇన్చార్జ్ బీటెక్ రవి కోరారు. బాబు షూర్యుటీ భవిష్యత్ గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పాత రవీంద్రనాథ స్కూల్ వీధి నెహ్రూ నగర్ చౌడమ్మా దేవాలయం వీధి సుంకులమ్మ దేవాలయం వీధిలలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందుల లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పులివెందుల ప్రజలను అభ్యర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్దిచేకూరిందన్నారు. చంద్రబాబు పాలనలో పండుగలకు కానుక అందించేవారన్నారు. దీంతో పేదలు కూడా ఆనందంగా పండుగను నిర్వహించుకునేవారన్నారు. జగన్ పాలనలో ఎలాంటి కానుక ఇవ్వకపోవడంతో పేదలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. జగన్ పాలనపై విసుగెత్తిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. తిరిగి టిడిపికి పట్టం కట్టాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకుపోయిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నినకల్లో ప్రజల ఆకాంక్ష తప్పకుండా నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో బిటెక్ రవితో పాటు ఆయన సతీమణి మారెడ్డి లతారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయా మండల ఇన్చార్జిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

రంగురంగుల ముగ్గులతో..

కళకళలాడిన గ్రామాలు

విశాలాంధ్ర, చమర్తి ఆధ్వర్యంలో అట్టహాసంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

వార్త-4లో

రిమ్స్‌లో అన్నదానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కనీసం పుటిన రోజు నాడు అయిన 10 మందికి అన్నం పెట్టాలని కార్యక్రమ దాత హరి అన్నారు. జే.బి.వి.యస్. ది ప్రిజర్వర్ సేవ సమితి ఆధ్వర్యంలో కల్పన పుట్టినరోజు సందర్భంగా స్థానిక రిమ్స్ హాస్పిటల్‌లో 280 మందికి అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో ముందుకెళ్దాం సేవ చేద్దామనే నినాదంతో యువత ముందుకు వచ్చి తమ వంతు సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సేవ చేయడం వల్ల తమ ఆత్మ సంతృప్తి చెందుతుం దని, ఇలా మరెన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సమస్త సభ్యులైన సిరి చందన మరియు ప్రవళిక తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ కళావతి మాట్లాడుతూ 130కి పైగా అన్నదాన కార్యక్రమాలు, 50కు పైగా జన్మదిన మరియు ఇతరితర వేడుకలు, 650 కి పైగా రక్తదానాలు, ఎస్ఏ రైటింగ్ కాంపిటీషన్స్, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్ట్ అలంబన ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ, ర్యాలీస్, క్యాంపెయిన్స్ మొదలగు కార్యక్రమాలు సంస్థలో చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆయేషా, లక్ష్మి కాంత్, సోహెబ్, సిసింద్రీ, దేవా తదితరులు పాల్గొన్నారు.

పలువురు ఆమ్‌ఆద్మీపార్టీలో చేరిక

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో పలువురు వ్యక్తులు గురువారం ఆమ్‌ఆద్మీపార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహమతుల్లా మాట్లాడుతూ విభజన హామీలు నెరవేరకపోవడందో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పదేళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రానికివచ్చే ఆదాయాన్ని మటుకు ఎందుకుచూపరు అంటూ ధ్వజమెత్తారు ఇకనైనా రాష్ట్రప్రజ లు ముఖ్యంగా యువత మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైందని , కేవలం గద్దెనెక్కెందుకు ఎన్నికలసమయంలో ఎనలేనిహామీ లు గుప్పించి గద్దెనెక్కాక కేవలంరాష్ట్రంపై ప్రజలపైన అప్పులు పెంచడమేధ్యేయంగా పెట్టుకున్న ఈవైసిపి టిడిపిపార్టీలను ఒకరి పైన ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్న ఇటువంటి నాయ కులను నమ్మి మరోసారి మోస పోవద్దు అంటూ రహమతుల్లా ప్రజలకు సూచించారు కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ రాజగ్.ఆప్ మండల సభ్యులు పిరుబాషా. సలీమ్. సమీర్ . ఖదీర్. సిరాజ్.తదితరులు పాలొగొన్నారు

... సీపీఐ హర్షం

(మొదటి పేజీ తరువాయి) శంఖారావం పూరించడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. ప్రజా సమస్యలపై అరెస్టులు, కేసులు, జైలు కూడా లెక్క చేయకుండా ప్రజల పక్షాన పోరాడారన్నారు. కరోనా లాంటి విపత్తుల్లో దాతల ద్వారా సేకరించిన నిత్యావసర సరుకులు పేదలకు పంపిణీ చేయడంలో సేవా దృక్పథాన్ని కనబరచారన్నారు. ప్రపంచంలో ఎక్కడ విపత్తులు సంభవించిన, యుద్ధాలు జరిగిన బాధితుల సహాయార్థం విరాళాలు సేకరణకు విశేష కృషి చేశారన్నారు. ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వం కోసం జరిగిన యువజన ఉత్సవాలకు నేపాల్ క్యూబా అల్జీరియా వియత్నాం వంటి దేశాలకు పోయి సౌహార్ద సందేశాలు ఇచ్చారన్నారు. మానవాళి మనుగడ కోసం, ప్రజల పీడన నుండి, దోపిడీ నుండి విముక్తి కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య రానున్న రోజుల్లో రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని వారు కోరారు.

టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియామకం



విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండాపురం లోని శాంతి నగర్ కు చెందిన ఉదయ్ కుమార్ ని జమ్మలమడుగు తెలుగుదేశం ఇంచార్జి చదిపిరాళ్ల. భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు భూపేష్ రెడ్డి కి ధన్య వాదములు తెలియచేసారు. నాకు పార్టీ అప్పగించిన బాధ్యతలు నెరవేర్చి పార్టీ అభివృద్ధి కి తోడ్పాటు అందచేస్తా అని తెలియచేసారు.

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ యందు పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులం దరినీ పర్మనెంట్ చేసి కనీస వేతనాలు వర్తింపచెయ్యాలని ఏపీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక హోచిమిన్ భవన్ యందు హాస్టల్ కార్మికుల సమావేశం చంద్రాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ కార్మికులుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని చెబుతున్న సంక్షేమ హాస్టల్స్ యందు నియామకాలు సంవత్స రాల తరబడి రెగ్యులర్ నియామకాలు చేపట్ట కపోవడం బాధా కరంగా ఉందన్నారు. ప్రభు త్వ ఉద్యోగులు రిటైర్మెంట్ అయిన స్థానాల్లో ఔట్సోర్సింగ్ కార్మికులతో పనులు చేయిస్తూ పనిభారం పెంచు తున్నారే తప్ప సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా కార్మికు లు ఉండాల్సి ఉండగా కొంత మంది అధికారుల చేతివాటం మూలంగా అమలు కు నోచుకోలేదని కార్మికులపై పనిభారం పెరుగు తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి. బాదుల్లా, మల్లికార్జున, ప్రసాదు, సుభద్రమ్మ, శాంతమ్మ, రమాదేవి ముని కుమార్,చంద్రశేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కొత్త కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారతదేశం లోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం, మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందిం చడమే లక్ష్యంగా కలిగి ఉంది. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు సాగుతోంది, కానీ దాంతో పాటు రిస్క్, అనిశ్చిత పరిస్థితులు కూడా పెరుగుతున్నాయి. తమ నైపుణ్యంతో, బజాజ్ అలియంజ్ తమ వినూత్న ప్రోడక్టులు మరియు పరిష్కారాలను కడప ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడా నికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగ పడుతుంది. కొత్త కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, జియో డిస్ట్రిబ్యూషన్ హెడ్- రోహిత్ జైన్ మాట్లాడుతూ, "అనుకోని అత్యవసర పరిస్థితుల మధ్య ఆర్థిక భద్రతను అందించడంలో ఇన్సూరెన్స్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, దాని ప్రాముఖ్యత, ప్రయోజ నాలపై పరిమిత అవగాహన కారణంగా మన దేశంలో ఇన్సూరెన్స్ అవగాహన మరియు దాని స్వీకరణ తక్కువగానే ఉంది. మా వినియోగదా రులకు సమగ్ర పరిష్కారాలను అందించడానికి కట్టుబడిన ఒక కంపెనీగా, మేము భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇన్సూరెన్స్ అవగాహనను పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ప్రోడక్టులు మరియు సంబంధిత సేవలను దేశంలోని ప్రతి భాగానికి సమర్థవంతంగా విస్తరించ డానికి మరియు విస్తృతమైన పంపిణీ మార్గాల ద్వారా సమాజానికి పెద్దమొత్తంలో మేలు చేయాలనే ఒక నిర్ణయానికి కట్టుబడి ముందుకు సాగుతోంది.

పారదర్శకత ఓటర్ల జాబితాకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) సంబంధించి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి కమిటీ అంగీకారం తెలిపిందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పం పిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగు తుందన్నారు. పాత్రికేయుల హౌస్ సైట్స్ కు సంబంధించి నిర్దేశించిన వెబ్ సైట్ లో జనవరి 6 చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకు న్నవారు... ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసర మైన డాక్యుమెంట్లతోసహా దరఖాస్తును జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, రాయచోటి కార్యాలయంలో వెంటనే అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో సరైన స్థలం గుర్తించాలని ఆర్డీఓలను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, రామ కృష్ణారెడ్డి, మురళి, సమాచార శాఖ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, జిల్లా స్థాయి మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు బివి నాగిరెడ్డి, బి.సాయి ప్రతాపరెడ్డి, పి.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ గ్రూపుకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పుర పాలక సంఘం పరిధిలోని రెండవ వార్డు కు చెందిన చందన స్వయం సహాయక మహిళ గ్రూపు లోని మహిళలు బ్యాంకు కు బకాయి పడ్డ 1లక్ష 40వేలు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అం దించి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకు న్నారు. చందన డ్వాక్రా సంఘంలోని మహిళలకు గ్రూపు రుణము చెల్లింపులో గ్రూపు లీడర్ నగదును తీసుకుని తిరిగి చెల్లించని కారణంగా మిగిలిన మహిళలపై రుణము చెల్లిం చాల్సి ఉన్న నేపద్యంలో స్థానిక ఎమ్మెల్యేను, మోసపో యిన మహిళలు కలిసి తమ గోడును ఆయన దృష్టికి తెచ్చారు. గ్రూపులో మొత్తం 2 లక్షల 80వేలు చెల్లించాల్సి ఉండగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 1,40,000 చెల్లించి మహిళలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, శౌరి సుభాష్ రెడ్డి, ఎద్దుల రాయపరెడ్డి సుబ్బమ్మ పాల్గొన్నారు.

సామాజిక న్యాయశిల్పం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్ట ణంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, డా. అంబేద్కర్ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 125 అడుగుల ఎత్తు భారీ విగ్రహం ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా సీఎంకుబాసటగా నిలిచేందుకు ప్రతి ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలకు చెందిన ప్రతి ఒక్కరూ ఈ నెల 19 వ తేదీన విజయవాడ‌ు వెళ్ళాలని దీనికి సంబంధించిన సామాజిక న్యాయ శిల్పం పోస్టర్‌ను మున్సిపల్ పరిధిలో నలంద స్కూల్ ఆవరణలో గురువారం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప, డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి గొప్ప ఆశయాలు ఉన్న బడుగు బలహీన వర్గాల అభినవ ఆశాజ్యోతి అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొగ్గిటి పురుషోత్తం డానియల్, రంగనాయకులు, మల్లికార్జున,కో ఆప్షన్ చంద్రమౌళి,లక్ష్మి భార్గవి, లక్ష్మి ప్రసన్న, వైఎస్సార్సీపీ నాయకులు కృష్ణ మూర్తి కొండయ్య, కోళ్ల భాస్కర్, పక్కృద్దిన, కిరణ్, సంపత్, శ్రీరాములు, గుల్జార్ పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని తొట్లపల్లె పంచాయతీ పరిధి లోని పాపిరెడ్డిపల్లె బీసీ కాలనీకి చెందిన గంప వెంకటేష్ చిన్నకుమారుడు శ్రీనాథ్(20) అనే యువకుడు తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థుల వివరాల మేరకు గంప వెంకటేష్‌కు ముగ్గురు సంతానం. ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి చిన్న అబ్బాయి చదువుల్లో ఆటల్లో కూడ ఉత్సాహంగా ఉండేవాడని ఇటీవల ఉద్యోగం కోసం ధరఖాస్తు లు చేసుకున్నాడని సమాచా రం. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రీనాథ్ కుటుంబసభ్యులు పొలం పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లగా డోర్ తీయడంలో శ్రీనాథ్ ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వేలాడటంతో అప్పటికే ఆ యువకుడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని ఎస్ఐ విద్యాసాగర్ పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -మైలవరం : మండల కేంద్రమైన మైలవరంలో వున్నా మండల అభివృద్ధి కార్యాలయంలోని సభభవనంలోఉదయం 11 గంటలకు నేడు మండల సర్వసభ్య సమా వేశం మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి అధ్యక్షతన జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి షేక్ శంషాద్ భాను తెలిపారు. కావున మండలంలోని సర్పంచ్‌లు మరియు ఎంపిటిసి లు తప్పకుండ హాజరు కావాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని కావున ప్రతి అధికారి పూర్తి సమాచారంతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

మహాసభ కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ, ఉపకులాల రాజకీయ సమన్వయ మహాసభ కరపత్రాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, యువజన విభాగం నాయకులు నారాయణస్వామి మాదిగ తదితరులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ కడప నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ ఉపకులాలు రాజకీయ సమన్వాయ మహాసభ కార్యక్రమం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన కరత్రాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. మాదిగ ఉపకులాలకు వారి జనాబ దామాష ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజకీయ సమన్వయ మహాసభ కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాలు పెద్దఎత్తున పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సురభి నాటకోత్సవాలను విజయవంతం చేయండి: ఓఎస్డీ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో ఈ నెల 13వ తేదీ నుంచి నిర్వహించ చనున్న సురభి నాటకోత్సవాలను విజయవంతం చేయాలని ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరవనం (రాణి తోపు) లో సురభి నాటకోత్సవాలకు సంబంధించిన బ్రోచర్ లను ఆర్డీఓ వెంకటేశ్వర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓ ఎస్ డి మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 18 వరకు నిర్వహించే నాటకోత్సవాలను కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందించాలని కోరారు. నాటకం అంటే సురభి... సురభి అంటే నాటకం అనేలా ప్రఖ్యాత గాంచిన నాటకోత్సవాలను వినాయక నాట్యమండలి ఆధ్వర్యంలో గరండాల రివర్ ఫ్రంట్ లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించుకోవడం విశేషం అన్నారు. సురభికి పుట్టినిల్లు అయిన పులివెందులలో ఈ నాటక ప్రదర్శనలు ఇవ్వడం ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చన్నారు. సినిమా చూస్తున్నట్లు ఈ నాటక ప్రదర్శనలు ఇవ్వడం సురభి కళాకారుల నైపుణ్యానికి నిదర్శనం అని తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యల్లమ్మ తల్లిని దర్శించుకున్న బత్తిన ఆనంద్ యాదవ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామం వద్ద ఆహ్లాదకరమైన ప్రదేశంలో వెలిసి ఉన్న శ్రీ యల్లమ్మ తల్లిని గురువారం ఉదయం రాజకీయ సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి కోడూరు టౌన్ కృష్ణానగర్, సూర్యనగర్ ఇంచార్జి బత్తిన ఆనంద్ యాదవ్ భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. యల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అయ్యవారిపల్లి గ్రామస్తుల అందరి సహకారంతో జరుగుతున్న ఫ్లోరింగ్ పనులను పరిశీలించి ఫ్లోరింగ్ పనులు బాగా చేయాలని మేస్త్రి కి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. అయ్యవారిపల్లి గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకొని యల్లమ్మ తల్లి వద్దకు భక్తిశ్రద్ధలతో దర్శించుకునే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఫ్లోరింగ్ పనులు చేపట్టామని మందా సుబ్బరాయుడు(విశ్రాంత రైల్వే ఉద్యోగి) పేర్కొన్నారు. అనంతరం బత్తిన ఆనంద్ యాదవ్, పాత్రికేయులు వంకర సుబ్రమణ్యం ఇద్దరు కలిసి వంకర పెంచలయ్య సతీమణి యల్లమ్మ అనారోగ్యంతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న విషయం తెలుసుకుని వంకర యల్లమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించి పరామర్శించారు. బ్యాంకు నుండి రావాల్సిన డబ్బులు గురించి విలేఖరి, నేను ఇద్దరం కలిసి బ్యాంకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

ఇది ప్రజల ప్రభుత్వం

- స్వర్ణయుగాన్ని తలపిస్తున్న సీఎం జగన్ పాలన
- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- యర్రగుంట్ల : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతోందని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. రెండవ వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ ప్రాతినిధ్యం వహిస్తున్న రెండవ వార్డులో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వైసీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రా డేవిడ్, చంద్రకళతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారథ్యంలో పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని గుర్తుచేశారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందు తున్నాయని గుర్తు చేశారు. గాంధీజీ కలలుగన్న స్వరా జ్యాన్ని వాలంటీరు, సచివాలయ వ్యవస్థల ద్వారా సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆయన నేరుగా ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వయోవృద్దు లను ఏం అవ్వా బాగున్నావా.. తాతా ఆరోగ్యం ఎలా ఉంది అంటూ యోగక్షేమాలను విచారించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు నాయకులకు అపూర్వ స్వాగతం లభించింది. బాణాసంచా పేలుళ్లు, పూలవర్షం కురిపిస్తూ పార్టీ శ్రేణులు స్వాగతించా రు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

2024 విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -సుండుపల్లె: అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ నిర్మాణ ఆవరణంలో రాజంపేట నియోజకవర్గ యువనేత యర్రపరెడ్డి అజయ్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ అజంత రాణి, జనసేన వీర మహిళ రెడ్డిరాణి చేతుల మీదుగా సుండుపల్లి విశాలాంధ్ర ప్రతినిధి పల్లం చందు ఆవిష్కరించారు. యర్రపురెడ్డి అజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా సమస్యలను వెలికి తీసి సమస్యల మీద పోరాడే గొంతుకనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు చెన్నంశెట్టి వెంకటరమణ,రామానుజులు, నగేష, మునుస్వామి, బాబు రెడ్డి, మహేష్ రెడ్డి, విశ్వ సాగర్ రెడ్డి, అరుణ్ నాయుడు, భాస్కర్ నాయుడు, వెంకటేష్, ప్రసాద్, రెడ్డయ్య, సలీం, చిన్న, రెడ్డయ్యరాజు పాల్గొన్నారు.

ఆ భూమి మాదే మాకు ఇప్పించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : మా తాతల కాలం నుండి మేము వ్యవసాయం చేసుకుంటున్న భూమిని ఎమ్మెల్యే సోదరుడు దౌర్జన్యంగా జగనన్న కాలనీలో పేరుతో లాక్కున్నాడని బండకింద ఈడిగపల్లెకి చెందిన రామ లక్ష్మమ్మ వాపోయారు. మా తండ్రి మాకు ఈ భూమిని కట్నం కింద ఇచ్చారని, మాకు ఆధారం ఆ భూమి మాత్రమే ఉందన్నారు. మీకు వేరే ప్రభుత్వ భూమిని అసైన్మెంట్ కింద ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి.మేడా విజయ శేఖర్ రెడ్డిలు గతంలో మాకు వేరొక చోట స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. కానీ ఇంత వరకు దానిపై అధికారులు కానీ ఎమ్మెల్యే కానీ స్పందిం చలేదన్నారు.మాభూమి పై కోర్టు నుంచి స్టే తెచ్చుకున్న, జగనన్న గృహ నిర్మాణాలను లబ్ధిదారులు ఆపకుండా కడుతున్నారని,ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. ఎమ్మెల్యే స్పందించి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. తాసిల్దార్ ని వివరణ కోరగా 584 - సర్వే నంబర్ లోపల భూమి ప్రభుత్వ భూమిని జగనన్న కాలనీకి అప్పట్లో కేటాయించినట్లు తాసిల్దార్ తెలిపారు.

కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి: సీపీఐ

విశాలాంధ్ర-గోపవరం: స్వచ్ఛ భారత్ కార్మికులతో పనిచేయించుకోవడంలో ఉన్న శ్రద్ధ వారికి వేతనాలు ఇవ్వడంలో ఉండదా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ బద్వేల్ రూరల్ కార్య దర్శి నాగదాసరి ఇమ్మానియేల్ సూటిగా ప్రశ్నిం చారు. గురువారం ఉదయం 10 గంటలకు బద్వేల్ మండలం పది పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా.. అనంతరం ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేలు మాట్లాడుతూ గ్రామాలలో అతి తక్కువ జీతంతో క్లీన్ అండ్ గ్రీన్ గా చేసే స్వచ్ఛభారత్ కార్మికులకు 20 నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేనందునే అంగన్వాడీ లు కానీ మున్సిపల్ వర్కర్స్ కానీ రోడ్డు మీదికి వచ్చి సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చింది కనీసం చెత్త పూడ్చేవారికి కూడా 20 నెలలుగా వేతనాలు చెల్లించ లేదంటే ఇంతకంటే దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఉందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కనీసం సంక్రాంతి పండుగ సందర్భంగా అయినా స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్మికులు కూడా సమ్మె చేయవలసిన పరిస్థితి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు.ఆనందరావు కళ్యాణ్ శేఖర్ విల్లయ్య గోపయ్య ఓబయ్య ప్రవీణ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భూ నిర్వాసితులతో సమావేశం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : రాయచోటి- చాగలమర్రి జాతీయ రహదారి ఏర్పాటుకు సంబంధించి భూములు కోల్పోనున్న రైతులతో నేడు (శుక్రవారం) సమావేశం జరుగనుందని మండల తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు తెలిపారు. ఈ రహదారి వీరపునాయునిపల్లె నుండి ఎర్రగుంట్ల మీదుగా ఏర్పాటు కానున్న విషయం తెలిసిందే. రోడ్డు ఏర్పాటుకు అవసరమైన భూమిని హనుమనగుత్తి, పొట్లదుర్తి, ఎర్రగుంట్ల, కోడూరు, పెద్దనపాడు గ్రామాల రైతుల నుండి సేకరించనున్నారు. ఇందుకు సంబం ధించిన సర్వే పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో నష్టపరిహా రాన్ని నిర్ధారించేందుకు వీలుగా రైతులతో జమ్మల మడుగు రెవెన్యూ డివిజనల్ (ఆర్‌డీఓ) అధికారి సమావేశం కానున్నారు. ఆయా గ్రామాల రైతులతో శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరుగనున్నట్లు తాహసీల్దార్ తెలిపారు. రైతులు సకాలంలో హాజరై తమఅభిప్రాయాలను తెలపాలని ఆయన సూచించారు.

13నుండి ఓపెన్ కోర్టు షటిల్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర-గాలివీడు: సంక్రాంతి పండుగ సందర్భంగా గాలివీడు స్పోర్ట్స్ క్లబ్ అసోసి యేషన్ వారి చే 13, 14,15 తేదీలలో నియోజక వర్గస్థాయి ఓపెన్ కోర్ట్ షటిల్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు గాలివీడు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నదలిచినవారు ముందుగా తమ పేర్లను ఈ నెంబర్లకు 93934 34384, 9703822003 కాల్ చేసి తమ జట్ల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గడి కోట ద్వారకనాథ రెడ్డి సహకారంతో ఆయన చేతుల మీదుగా ప్రథమ బహుమతిగా రూ. 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా రూ. 15 వేల రూపాయలు మరియు ప్రత్యేక బహుమతిగా రూ. 5 వేలను అందజేయడం జరుగుతుందని స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

వృత్తి నైపుణ్య కోర్సులలో ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా కడప జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య వృత్తి విద్య కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోలార్ పివి ఇన్‌స్టాలర్ సూర్యమిత్ర, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్,ప్రొడక్షన్ మెషిన్ ఆపరేటర్, రిటైల్ సేల్స్ అసోసియేట్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవల పర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నారు ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కడపలోని జిల్లా కోర్ట్ ఎదురుగా మరియు స్మిత రోడ్ లో ఉన్న తమ శిక్షణ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోవా లని కోరారు. మరిన్ని వివరాలకు 9063082227 నంబర్ పై సంప్రదించాలని కోరారు.

రంగురంగుల ముగ్గులతో..

కళకళలాడిన గ్రామీణ ప్రాంతాలు

ముందే వచ్చిన సంక్రాంతి వేడుక

విశాలాంధ్ర, చమర్తి ఆధ్వర్యంలో అట్టహాసంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

పోటీలకు అనూహ్య స్పందన- అడుగడుగున చమర్తికి బ్రహ్మరథం

విశాలాంధ్ర-రాజంపేట: విశాలాంధ్ర మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సం యుక్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన వచ్చింది. రాజంపేట మండలంలో ఉన్నటువంటి 23 గ్రామపంచాయ తీలలో రెండు రోజుల ముందే సం క్రాంతి పండుగ వచ్చిందా అన్నట్లు విశాలాంధ్ర దినపత్రిక టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సహకా రంతో మండల వ్యాప్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీ లు పల్లెల్లో సంక్రాంతి శోభను రెండు రోజులు ముందే తీసుకొచ్చింది. ఈ పోటీలకు అన్ని గ్రామపంచాయతీల లోనూ సుమారు 2 వేలుకు పైగా చిన్న పెద్ద అనే తారతమ్య భేదం లేకుండా పెద్ద ఎత్తున మహిళలు పోటా పోటీగా పాల్గొన్నారు. ఈ పోటీలకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల నుంచి అనూహ్య స్పందన రావడంతో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని తమ లోని ప్రతిభను వెలికితీస్తూ రంగురంగుల ముగ్గులను ముచ్చటగా ప్రదర్శించారు. ప్రతి గ్రామ పంచాయితీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ 3116, ద్వితీయ బహుమతి రూ 2116, తృతీయ బహుమతి రూ 1116 లు అందజేశారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి పొందిన మహిళలు మండల స్థాయిలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, ప్రోత్సాహక బహుమ తులు అందించనున్నారు. రాజు విద్యాసంస్థల సిబ్బంది, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు అందించిన సహకారానికి విశాలాంధ్ర దినపత్రిక యాజ మాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సంస్కృతి- సంప్రదాయాలను పరిరక్షించేందుకే ముగ్గుల పోటీలు: అంతరించిపోతున్న తెలు గువారి సంస్కృతి-సంప్రదా యాల ను పరి రక్షించేందుకే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సంప్రదాయ అబద్ధమైన ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిం దని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రజలం దరూ ఈ పండుగను వైభవంగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

అడుగడుగునా చమర్తికి బ్రహ్మరథం: మండలంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను చవనా వారి పల్లి, మందరం మరియు పలు గ్రామాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించారు. ముగ్గుల పోటీల పర్యవేక్షణకు విచ్చేసిన చమర్తి జగన్ రాజుకు గ్రామ ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ముందుగా సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహకులు ఆయన ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల టిడిపి నాయకులు, కార్యకర్తలు, విశాలాంధ్ర సిబ్బంది పాల్గొన్నారు.

వైవియు అడ్మిషన్స్ డైరెక్టర్‌గా డా. లక్ష్మీప్రసాద్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం, ప్రవేశాల సంచాలకులుగా (డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎర్త్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.టి. లక్ష్మీ ప్రసాద్ బాధ్యతలను స్వీకరిం చారు. ఇదివరకు ఈ స్థానంలో పనిచేసిన ఆచార్య కంకణాల గంగయ్య పదవీకాలం పూర్తి కావడంతో డా.టి. లక్ష్మీ ప్రసాద్ కు బాధ్యతల ను అప్పగించి, అభినందించారు. ఈ సందర్భంగా నూతన డీవోఏ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రవేశాలపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. డా లక్ష్మీ ప్రసాద్ ను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి, అకడమిక్ ఎఫైర్ డీన్ ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య వై సుబ్బరాయుడు, ఆచార్య జయరాజు, డా.వి.రామకృష్ణ, పాలకమం డలి సభ్యురాలు డా.మాదక్క, డా.శ్రీధర్బాబు, డా. శ్రీనివాస గౌడ్, శ్రీధర్బాబు అభినందించారు.అసోసియేట్ డైరెక్టర్‌లుగా డాక్టర్ పి. వాసు గోవర్ధన రెడ్డి (అసోసియేట్ ప్రొఫెసర్, కెమిస్ట్రీ విభాగం), డాక్టర్ ఎ. ముని కుమారి (అసోసియేట్ ప్రొఫెసర్, జెనెటిక్స్ అండ్ జెనోమిక్స్ విభాగం), డాక్టర్ బి.రెడ్డయ్య (అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ), డా. ఎన్.గణేష్ నాయక్, (అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్)లు నూతన కమిటీలో పనిచేయనున్నారు.

మామిడి రైతులకు అవగాహన

విశాలాంధ్ర-రామాపురం: మండలం రాచపల్లి, హసనపు రం గ్రామముల నందు ఉద్యాన శాఖ అధికా రిని నాగమని అధ్వర్యంలో మామిడి పూత మరియు పిందే సమయంలో చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యలపై రైతులకి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పూత త్వరగా ఒకే సారి రావడానికి ఆడ పూల శాతం పెరగడానికి 13-0-45 (మల్టీ కె) 10 గ్రా. లీటర్ నీటికి మరియు మ్యాంగో స్పెషల్ 5 గ్రా. లీటర్ నీటికి లేదా ఫార్ములా-4ఏ 5 గ్రా.లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించా రు. మామిడి లో పూమొగ్గ దశలో తేన మంచు పురు గు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు ఆశించే అవకాశం ఉందని వీటి నివారణకు మోనో క్రోటోపాస్ 1.6 మి లీ. ఒక లీటర్ నీటికి మరియు మ్యాంకోజెబ్ 2 గ్రా. లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు. పచ్చి పూత దశలో ఆశించే తేన మంచు పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు నివారణ కు బుప్రోఫెజిన్ 1.5మి లీ. లీటర్ నీటికి మరియు కంటాఫ్ 2 మి లీ లీటర్ నీటికి మరియు అజాడిరెక్టిన్ 2 మి లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. తెల్ల పూత దశలో ఎలాంటి రసా యన మందులు పిచికారీ చేయకూడదని తెలిపారు. మామిడి నల్ల పూత దశ అనగా పిందె బఠాణీ గింజ సైజులో ఉన్నప్పుడు ఆశించే తేనె మంచు పురుగు, తామర పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు, మరియు పిందె రాలడం నివారణ కు బుప్రోఫేజిన్ ం ఎసిఫెట్ 1 గ్రా. లీటర్ నీటికి మరియు సాఫ్ 2 గ్రా. లీటర్ నీటికి మరియు ప్లానోఫిక్స్ 0.25 మి లీ లీటర్ నీటికి పిచికారి చేయా లని రైతులకు సూచించారు. మామిడి పిందెలు గోలి కాయ నుండి నిమ్మ కాయ సైజు ఉన్నప్పుడు 10 సంవత్సారాలు పై బడిన చెట్లకు రెండవ సారి ఎరువులు అనగా యూరియా 1 కేజీ, పొటాష్ 750 గ్రా. చెట్లకు చొప్పున భూమిలో వేసి ఫిబ్రవరి, మార్చి నెలల్లో నీటి తడులని 15 రోజులకొక సారి ఇవ్వాలని సూచించారు. మామిడి గోలికాయ దశ నుండి నిమ్మ కాయ దశ వరకు ఆశించే తోడిమ కుళ్ళు తెగులు నివారణకు అమిస్టార్ 1 మి లీ. లీటర్ నీటికి లేదా నాటివో 1 గ్రా. లీటర్ నీటికి పిచకారి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి రైతు భరోసా కేంద్ర సహాయకులు అఫ్సర్ అలీ ఖాన్, వెంకట రమణ మరియు రైతులు పాల్గొన్నారు.

హుషారుగా ఆడదాం ఆంధ్ర

విశాలాంధ్ర - రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఆడదాం ఆంధ్రాలో క్రీడల్లో పాల్గొంటూ హుషారుగా క్రీడాకారులు ప్రజాప్రతినిధులు పాల్గొని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని గువ్వల చెరువు లో ఆడదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా కసిరెడ్డి గారి పల్లి గువ్వలచెరువు పంచా యతీకి చెందిన క్రీడాకారులు క్రికెట్లో తిలకించేందుకు చుట్టుపక్కల నుంచి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని తిలకించారు. ముందుగా గువ్వల చెరువు సర్పంచ్ శివయ్య కసిరెడ్డి గారి పల్లి సర్పంచ్ రఘు రామయ్యలు ఆటను ప్రారం భించారు. ఈ పోటీలో గువ్వలచెరువు చెందిన క్రికెట్ టీం గెలుపొందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు మధుసూదన్ రెడ్డి కల్పన చెరువు సెక్రటరీ సచివాలయం

వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : స్వాతంత్ర్య సమర యోధు లు ఈస్ట్ ఇండి యా కంపెనీ వారిని గడగడలాడించిన సింహ స్వప్నం వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి చేద్దాం అని వడ్డెర సంఘం స్టేట్ గౌరవ అధ్యక్షులు కెవి.రమణవడ్డె పిలుపు నిచ్చారు. వడ్డె ఓబన్న 217 వ జయంతి సందర్భంగా గురువా రం ఉదయం కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి ప్రాంగణంలో వడ్డెర సంఘం నాయకులు బత్తల విజయ్ కుమార్, మల్లిబోయిన కృష్ణ, వల్లెపు కిష్టయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1846 లో రైతులు భూమికి సంబందించిన పన్నులు కట్టలేదని ఈస్ట్ ఇండియా కంపెనీ వారు రైతులను చిత్రహింసలు పెడుతు న్నారనే విషయం తెలుసుకున్న వడ్డె ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కలసి ఈస్ట్ ఇండియా కంపెనీ వారిపై పట్టు వదలని విక్రమార్కుడు లా పోరాడా రన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వారు కుట్ర పన్ని వీరి ఇద్దరిని చంపడానికి విశ్వప్రయ త్నం చేసి ఘోరంగా విఫలమ య్యారని పేర్కొన్నారు. ఇద్దరూ కలసి ప్రజలకు, రైతులకు అండగా నిలబడి అనేక పోరాటాలు చేశారన్నారు.వీరి చరిత్ర ఎంత చెప్పినా తరగదన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వడ్డెర కులస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వడ్డె ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : నూతన సంవత్స ర క్యాలెండర్ ఆవిష్కరణ మైదు కూరు నియోజక వర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను తన చేతుల మీదుగా విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల వద్దకు నిష్పక్షపాతంగా వాస్తవాలు తెలియజేసేది విశాలాంధ్ర దినపత్రిక అని విశాలాంధ్ర పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని సమస్య లపై స్పందించి వార్తలను ప్రచురిస్తూ అధికారుల దృష్టికి సమ స్యలు తీసుకురావాలని అన్నారు. సమస్యలు ప్రచురిం చడంలో విశాలాంధ్ర దినపత్రిక ముందుందని ఇలాగే కొనసాగాలని ఆయన కొనియాడారు. అనంతరం విశాలాంధ్ర దినపత్రిక సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు ఏ.పీ. రవీంద్ర, విశాలాంధ్ర రిపోర్టర్ బండి చిన్నయ్య, మైదుకూరు నియోజక వర్గ ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షుడు ఏపీయుడబ్ల్యూజె టెన్ టీవీ రిపోర్టర్ కరెడ్ల క్రిష్ణ, ఏబీఎన్ విలేకరి కసెట్టి చంద్ర, టీడీపీ నాయకులు అందె శీను, సురేష్ మునెయ్య పాల్గొన్నారు.

జన వికాస్ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరం లోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ నందు జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తాహిర్ ఆధ్వర్యంలో సంస్థ రూపొం దించిన సేవ్ గర్ల్ చైల్డ్ అనే నినాదం తో నూతన సంవత్సర క్యాలెండర్ (కాలామానని) కడప డి.ఈ.ఓ రాఘవ రెడ్డి మరియు జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ ఖదీరున్నిసాలు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి గత పనేండు సంవత్సరాల నుంచి ఎన్నో సేవలు నిర్వహిస్తున్న తాహిర్‌ను ముందుగా వారు అభినం దించారు. ఈ కార్యక్రమం లో ఎం.ఈ.ఓ నారాయణ, అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ జిల్లా అధ్యక్షులు రమణ, ఐయూఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలీషేర్, జన వికాస్ రాష్ట్ర కార్యదర్శి యునస్ బాషా, జన వికాస్ కన్వీనర్ పి మన్సూర్ అలీఖాన్, సంస్థ డైరెక్టర్ తారీక్ అలీ, సంస్థ ప్రతినిధులు క్రెసెంట్ జిలాని బాషా,డాక్టర్ శ్రీనివాసులు, సివిస్ నాసర్ అలీ, ఇషాక్, విక్టర్, అప్నా కడప ఫజల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిన సీఎం జగన్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ కులాలకు పెద్ద పీట వేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపా లన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం రాజన్న భోజనశాల వద్ద ఎస్సీ, ఎస్టీలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించడమే కాకుండా వారికి ఉన్నతమైన పదవులను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. ఎస్సీ, ఎస్టీలు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లుగా, ఎంపీటీసీగా, జడ్పీటీసీలుగా, సర్పంచ్‌లు గా, జడ్పీ వైస్‌చైర్మన్‌గా పదవులు ఇచ్చి వారికి మంచి గౌరవాన్ని కల్పించింది వైసీపీ పార్టీ అని అన్నారు. ఎస్సీ కులంలో ఎవరయిన పుట్టాలని అనుకుంటారా అని చంద్రబాబు పేర్కొనడం ఎస్సీ, ఎస్టీల పట్ల చంద్రబాబు కు, జగన్‌కు మధ్య వ్యత్యాసాన్ని గమనిం చాలన్నారు. భారత దేశంలో 150కోట్ల మంది స్వేఛగా జీవనం సాగి స్తుంటే అందుకు అంబే ద్కర్ రాసిన రాజ్యాం గం ఎంతో గొప్పదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 19న విజయవాడలో 20ఎకరాలలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నా రని ఈ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసిం హారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, జడ్పీచైర్మన్ జేష్ఠాది శారద, సోములవారిపల్లె సర్పంచ్ మోపూరి ప్రశాంతి, కౌన్సిలర్లు రావులశాంతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కామిశెట్టిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

రసవత్తరంగా ఆటల పోటీలు

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లెలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నిర్వహి స్తున్న వివిధ రకాల ఆటల పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. గురువారం కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, వంటి పోటీలల్లో క్రీడాకారులు ఉత్సా హంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి రామిరెడ్డిపల్లి సర్పంచు మల్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

సింహాద్రిపురంలో: సింహాద్రిపురంలో రెండో రోజుల ఆడుదాం

ఆంధ్రా పోటీలు రసవ త్తరాన్ని తలిపించాయి. గురువారం జరిగిన పోటీలల్లో విజేతలకు అధికారులు ప్రకటిం చారు. వాలీ బాల్ బాలుర విభాగంలో గురుజాల (బాలురు) అలాగే బాలికల విభాగంలో (హిమకుంట్ల), ఖోఖో బాలుర విభాగంలో కోవరం గుట్టపల్లి, బాలికల విభాగంలో సుం కేసుల, కబడ్డీ బాలికల విభాగంలో పైడిపాలెం జట్టు విజయం సాధిం చిట్లు వ్యాయామ ఉపాధ్యాయులు వెల్లడించారు.

ఆడుదాం ఆంధ్రా విజేతలు వీరే..

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో గురువారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడలకు సంబంధించి విజేతలకు అధికారులు ప్రకటిం చారు. గురువారం క్రికెట్, వాలీబాల్, బాడ్మిం టన్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిం చారు. క్రికెట్‌లో కోమన్నూతలు విజేతలుగా నిలవగా పెద్దకుడాల జట్టు రన్నర్స్‌గా నిలిచింది. కబడ్డీలో కోమన్నూతల జట్టు విన్నర్స్ కాగా, వెలిదండ్ల జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. వాలీ బాల్‌లో పార్నపల్లె జట్టు విన్నర్స్‌గా వెలిదండ్ల జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. బాడ్మింటన్‌లో పార్నపల్లె జట్టు విన్నర్స్‌గా వెలిదండ్ల రన్నర్స్‌గా నిలిచింది. ఖోఖోలో పెద్దకుడాల జట్టు విజేతగా నిలిచింది. ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడు తూ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మహిళలకు ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తిగల మహిళామణులు ముగ్గుల పోటీలలో పాల్గొనవచ్చన్నారు. కార్యక్ర మంలో వైసీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, ఎస్ఐ రవి కుమార్, త్రిభువనరెడ్డి పాల్గొన్నారు.

హరిలో రంగ హరి.. మరి హరిదాసులేరీ...?

విశాలాంధ్ర-పులివెందుల: సంక్రాంతి అనగానే గుర్తుకు వచ్చే వాటిలో హరిదాసులు ఒకరు. సంక్రాంతి పండుగ నెల పొడవునా గ్రామీణ ప్రాంతాల్లో వీరు దర్శన ఇస్తారు. అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలతో పాటు కనిపించే హరిదాసులు కాలగమనంలో దూరమయ్యా రు. మానవ నాగరికత ఆవిర్భ వించినప్పటి నుండి హరిదాసులు సంక్రాంతి పండుగ వేళ దర్శనం ఇవ్వడం అరుదు. తెలుగు గొప్పదనాన్ని సంకీర్తనలతో తెలియ జేయడం హరిదాసుల ప్రాముఖ్యతను అంతరించుకుం టుంది. తెలుగువారికి అన్ని పండుగలలో సంక్రాంతి పర్వదినం అతి ముఖ్యమైనది. ఏడాది పొడవునా కష్టించిన పంట లక్ష్మిని ఇంటికి తెచ్చుకున్న కష్టజీవులైన రైతులందరూ ఆనం దోత్సవాల నడుమ జరుపుకునే పండుగగా భావి స్తారు. సంవత్సరములో ఎప్పుడూ కనిపించని హరిదా సులు ధనుర్మాసంలోనే దర్శనమిస్తా రు. నెల రోజుల పాటు భక్తి పాటలతో ఇంటింటిని పావనం చేస్తారు. తెల్లవా రగానే స్నానమాచరించి కాషాయ వస్త్రాలను ధరించి ముఖముపై నామాలు దిద్దుకుని మెడలో పూలదండను రుద్రాక్ష మాలలను ధరించి నెత్తి మీద నామాలతో అలంకరించిన అక్షయపాత్రను తలపై పెట్టుకుని భుజం మీద తంబురాను మీటుతూ ఒక చేత్తో చిడతలతో తాళం వేస్తూ శ్రావ్యంగా పాటలు పాడుతూ కాళ్ల గజ్జలతో నృత్యం చేస్తూ హరిలోరంగ హరి అంటూ ప్రతి ఇంటి ముంగిట దర్శనమిస్తారు. అటువంటి హరిదాసుకు ఇల్లాలు లేదా పిల్లలు ఫల పుష్పాదులతో దోసెడు బియ్యం తీసుకువస్తే హరిదాసు వినమ్రతతో మోకా లు పై కూర్చుని అక్షయ పాత్రలో వేయించుకుని ఆ ఇంటి కుటుంబాన్ని దీవిస్తారు. ఇలా ఒక్కరితో పాటు మరి కొంతమంది హరి దాసులు కూడా గ్రామీణ ప్రాంతాల్లో తిరగడం వల్ల పల్లెటూర్లు కోలాహలం గా కనిపిస్తాయి. ఇలా నెలరోజులపాటు గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి సంవత్సరానికి సరిపడా బిక్షాన్ని సంపాదించుకోవడం వారి జీవనశైలికి పడుతుంది. వారికి కేటాయించిన గ్రామాలకే పరిమితమవుతారు. ఇలా నెలపొడువునా హరిదాసుల గ్రామంలో ఉండటం వల్ల వారి పాటలతో సందడి నెలకొంటుంది. బాల బాలికలు కూడా ఉత్సాహంగా పోటీపడుతూ హరిదాసు లా వ్యవహరిస్తా రు. హరిదాసుల వలె ప్రతిసారి కూర్చొని లేవడం కష్టమైన భక్తి భావంతో ఆడుతూ అలసటను మరచిపో తారని పెద్దలు చెబుతున్నారు. ఇలా జానపద కళాకారు లతో కన్నుల పండుగగా సంక్రాంతి పర్వదినాలు ముగుస్తాయి. పంటను ఇంటికి తెచ్చుకున్న కలలాడే రైతు కుటుంబాలు సంక్రాంతి శోభతో అందరినీ ఆదరిస్తారు. మరి చాలామంది హరిదాసులు కాలగమ నంలో కరువయ్యారు. ఏదో అక్కడక్కడ తప్పిస్తే మరి ఎక్కడ వారి ఆచూకీ లేకుండా పోయింది. సంక్రాంతి పండుగకు శోభ తెచ్చే హరిదాసులు రావాలని పండుగ పూర్వ వైభవం సంతరించుకోవాలని ఆశిద్దాం.

మంచినీటి సరఫరా టెస్టింగ్, ఫిల్లింగ్ పనులను పరిశీలించిన వైస్‌చైర్మెన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రూ.120కోట్లతో ప్రొద్దుటూరు ప్రజలకు అందిస్తున్న మంచి నీటి సరఫరా టెస్టింగ్ అండ్ ఫిల్లింగ్ పనులను గురువారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మున్సిపల్ ఏంఈ సాయికృష్ణ, డీఈలు దస్తగిరి, దస్తగిరి రెడ్డిలతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఉన్న మంచినీటి కొరతను తగ్గించేం దుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఒక యజ్ఞంలా రూ.120కోట్లతో శ్రీశైలం నుండి మైలవరం నుండి ప్రొద్దుటూరుకు శాశ్విత మంచినీటి పథకం ఇప్పటికే పూర్తిచేసి ప్రొద్దుటూరుకు నీరు అందిస్తున్నారన్నారు. అందులో భాగంగా సంజీవ్‌నగర్ ట్యాంక్‌కి మరియు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో గల ట్యాంకులకు గురువారం టెస్టింగ్ అండ్ ఫిల్లింగ్ ప్రక్రియ పూర్తికావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ ఇంచార్జ్ ప్రకాష్, వైకాపా నాయకులు గురునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మల్లెపల్లె, రేకులకుంట పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షులు పెద్దిరెడ్డి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ సువర్ణదేవి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి వివిధ శాఖ అధికారులతో ప్రజలతో కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంకల్పం మన అభివృద్ధికి చెందిన దేశంగా ప్రధానమంత్రి సంక్షేమపథకాలు బాగంగా 80కోట్ల మందికిపైగా భారతీయులకు ఆహార భద్రత మామీ, ప్రపంచంలోనే అతిపెద్ద సమ్మిళత ఆర్థిక కార్యక్రమం బలహీనవర్గాల ఆకాంక్షలు సాకారం హక్కులు, పరిరక్షణ దివ్యాంగులకు సాధికారత, గిరిజనుల సర్వతోముఖ మూడుకోట్ల మంది పేదలకు కనీస వసతులు అందుబాటులో ధరల్లో గృహసదుపాయం, ఇటి నిర్మాణం చేపట్టిం దన్నారు. అటల్ పునర్వికరణ పట్టణాలలో రూపాంతరాలు కార్యక్రమం అమృత నీటి సరఫరా, మరుగుదొడ్లు నిర్మించడం జరుగు తందని అన్నారు. అనంతరం అధికారులు, మహిళలతో కలిసి సంకల్పయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మైదుకూరు బీజేపి ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు, బిజేపి జిల్లా కార్యవర్గసభ్యు లు చంద్రకాంతం ఈశ్వరయ్య, మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణయాదవ్, రేకులకుంట సర్పంచ్ భర్త సురేష్, మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వద్దిరాల బ్రహ్మయ్య, వివిధ శాఖఅధికారులు, హెల్త్‌సిబ్బంది,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యమత్యంతోనే రాజ్యాధికారం సాధిద్దాం

కాపు సంక్షేమ సేన రాష్ట్ర గౌరవసలహా దారులు శ్రీనివాసులు

విశాలాంధ్ర-పీలేరు: ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధిం చాలని కాపు సంక్షేమసేన సంఘం రాష్ట్ర గౌరవ సలహా దారులు, రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ ఆమంచి శ్రీనివాస రావు, అలియాస్ ఆమంచి స్వాములు పిలుపునిచ్చారు.పీలేరు మండలంలోని గూడరేవుపల్లి మార్గంలోని మొరవ వడ్డిపల్లి లోని కళ్యాణమండపంలో బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పది, పదిహేను శాతం ఉన్న వాళ్ళు అధికారం, చేపట్టినప్పటికి రాష్ట్రంలో 25 శాతం ఉన్న కాపులు,అధికారం కోసం ఐక్యమత్యంతో ఒక సైన్యంలా లక్షసాధన సాధించి, ముందున్న లక్ష్యాన్ని ఛేదించాలన్నారు.కాపు కాసిన కాపు రాజైతే ఎలా ఉంటాడో ఆనాడు శ్రీకృష్ణ దేవరాయలు చాటి చెప్పారని అన్నారు.నేడు మనకు అండగా రాజ్యాధికారం సాధించడానికి కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకుడు హరిరామ జోగయ్య ఉన్నారని,అందరూ కలిసిఆయనఅడుగులు జాడల్లో నడవాలని,రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక దీక్షతో ముందుకు వెళుతున్నారని ఆయన ఆశయం కోసం,ఆయన ఏ నిర్ణయం తీసుకున్న మనమంతా ఆయన నిర్ణయాన్ని కట్టుబడి ఉండా లన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కుమార్, జనసేన పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బెజవాడ దినేష్,మదనపల్లి ఆర్ ఆర్ జ్యువెలర్స్ అధినేత రామాంజులు, అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు రెడ్డిరాణి, కాపు సంక్షేమ సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి దారం అనిత, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు మోకాటి సుబ్బయ్య. పాల్గొన్నారు.

మిద్ది పైనుంచి పడి పెయింటర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : పెయింట్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మిద్ది పై నుంచి పడి భవన కార్మికుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం సాయంత్రం మదనపల్లి మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి తాలూకా సిఐ. ఎన్. శేఖర్, ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పుంగనూరు భగత్ సింగ్ కాలనీకి చెందిన రఫీక్ (33) మదనపల్లి లోని ఈశ్వరమ్మ కాలనీలో పెయింట్ పని చేయడానికి స్నేహితులతో కలిసి వచ్చాడు. పెయింట్ పని చేస్తుండగా సాయంత్రం సుమారు ఐదున్నర గంటల సమయంలో మిద్దిపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే బాధితుని జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించారు. ఆస్పత్రి అత్యవసర విభాగము డాక్టర్లు పరీక్షించి అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

పీలేరు జెఎస్ పి ఇంచార్జి బెజవాడ దినేష్

విశాలాంధ్ర-పీలేరు: రాజకీయంగా, ఆర్థికంగా కాపులు అన్ని రంగాల్లో ముందుండాలని పీలేరు జెఎస్ పి ఇంచార్జి బెజవాడ దినేష్ అన్నారు. పీలేరు టౌన్‌లో గుడరేవు పల్లిలో జరిగిన కెఎస్ఎస్, బలిజ ఆత్మీయ సమావేశం రాజంపేట కెఎస్ ఎస్ అధ్యక్షులు శరత్ బాబు, కెఎస్ఎస్ పీలేరు నియోజక వర్గం ప్రెసిడెంట్ సుబ్బయ్య అధ్వర్యంలో జరిగింది.ఈ కార్య క్రమానికి కెఎస్ఎస్ రాయలసీమ కన్వీనర్ ఆమంచి స్వాములు, పీలేరు జెఎస్ పి ఇంచార్జి బెజవాడ దినేష్, జెఎస్ పి చితూరు జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు, మదనపల్లి సీనియర్ నాయ కులు శ్రీ రామ రామాంజులు,జెఎస్ పి చిత్తూర్ జిల్లా కార్య దర్శి దారం అనిత పాల్గొన్నారు. ఈ సందర్బంగా బెజవాడ దినేష్ మాట్లాడుతూ కాపుల్లో రాయలసీమ బలిజలు ఆంధ్ర తెలంగాణ రెండు ప్రాంతాలలో వెనుకబడ్డారని తెలిపారు. రాయలసీమ 4 జిల్లా నుండి వ్యాపారం కానీ రాజకీ యంలోకాని గొప్పస్థాయికి చేరుకున్న వారు ముగ్గురు లేదా నలుగురు మాత్రమేనని కానీ ప్రతి నియోజకవర్గంలో అధిక జనాభాలో ఒకటో స్థానం లేదా రెండో స్థానంలో బలిజలు ఉంటారని తెలియజేశారు.రానున్న రోజుల్లో కాపుల్లో, బలిజల్లో మరింత చైతన్యం రావాలని కోరుకుంటున్నామని తెలిపారు.

టయోటా కార్లలో నాజల్ పంప్స్ చోరీ చేసే దొంగ అరెస్ట్

రూ.20 లక్షలకు పైగా విలువైన నాజల్స్, కారు సీజ్..

అరెస్ట్ వివరాలను వెల్లడించిన మదనపల్లి డిఎస్పి కేశప్ప

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి కేంద్రంగా టయోటా కార్లలో ఖరీదైన నాజల్ పంప్స్ దొంగలించే నిందితున్ని గురువారం ముదివేడు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పి కేశప్ప మీడియాకు తెలిపిన వివరాలు.. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్దమండెం మండలం, కలిచర్ల బండమీద వీధికి చెందిన చాంద్ బాషా కుమారుడు ఎం.హర్షద్(19) మదనపల్లి కేంద్రంగా ఖరీదైన టయోటా కార్లలో గుట్టుచప్పుడు కాకుండా నాజల్ పంప్స్ చోరీ చేసేవాడన్నారు. చోరీ చేసిన నాజల్ పంప్స్ ను కారులో కర్ణాటక కు తరలించి బెంగళూరులో విక్రయించే వాడిని చెప్పారు. ఈ నేపథ్యంలో మదనపల్లి తదితర ప్రాంతాలలో 12 టయోటా కార్లలో దొంగలించిన రూ. 20వేల రూపాయలకు పైగా విలువ చేసే నాజల్ పంప్స్ విప్పుకుని కారులో బెంగళూరుకు తరలిస్తుండగా హర్షద్ ను కురబలకోట మండలంలోని అంగళ్ళు రోడ్డు మదనపల్లి సమీపంలో అదుపులోకి తీసుకుని అతని వద్ద పట్టుబడిన రూ. 20 లక్షల విలువ చేసే నాజల్ పంప్స్, కారును సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన నింది తున్ని ముదివేడు పోలీస్ స్టేషన్ కు తరలించి విచా రణ అనంతరం అతను నేరం అంగీకరించడంతో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితున్ని పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ, ఎస్సై, సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు. మీడియా సమావేశంలో సిఐలు వలి బసు, ఎన్.శేఖర్, శివాంజనేయులు, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండండి

జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె నియోజకవర్గంలో డెంగీ కేసులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిజిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణు గోపాల్ అన్నారు. గురువారం ఆయన మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని ల్యాబ్ లు పరిశీలించారు. అనంతరంసూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవితో కలసి సిబ్బందితో సమావేశమై డెంగీ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డెంగీ పరీక్షలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సెంట్రినెల్ సర్వోలెన్స్ ఆసుపత్రి మదనపల్లె ఒక్కటే కావడం, ఇక్కడ ఒక్క చోటనే ఎలీసా పద్ధతిలో పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రజలకు ఎవరికైనా జ్వరం వచ్చి ఐదురోజులు తగ్గకుంటే అప్పుడు మాత్రమే డెంగీ పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు. గత ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు జిల్లాలో 151 డెంగీ కేసులు నమోదు అయ్యాయని ఇందులో మదనపల్లె డివిజన్లో అత్యధికంగా 85 డెంగీ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. వీరందర్నివైద్యసిబ్బంది పర్యవేక్షణలోకి తీసుకుని సకాలంలో మందులు అందించడంతో పాటు అవసరమైన వారిని ఆసుపత్రికి పంపి అడ్మిషన్ చేయడం వల్లప్రాణాపాయాలు తప్పాయన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని దీనివల్ల డెంగీ కేసులు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. ప్రజలుతమ ఇళ్ల వద్ద నీటి నిల్వలులేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం వల్ల డెంగీ, మలేరియా బారినపడకుండా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబూనిట్ అధికారి ఖలీల్, బయోమెడికల్ ల్యాబెక్నిషియన్ ఉమాపతితో పాటుసిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో కారు దగ్ధం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె పట్టణం శేషప్పతోట వద్ద పార్క్ చేసిన కారులో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. అగ్నిమాపక అధికారి శివప్ప, సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. ప్రమాదంలో సుమారుగా రూ.20 వేల నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. సకాలంలో అగ్నిమాపక అధికారులు స్పందించడంతో తక్కువ నష్టంతో బయటపడ్డానని కారు యజమాని ప్రసాద్ తెలిపారు.

కారుతో సహా ఎర్రచందనం స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: కారుతో సహా ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నామని పీలేరు డీఎఫ్వో సంచారదళ నిఘా విభాగం అధికారి జేవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారం మేరకు వైయస్సార్ జిల్లా సుండుపల్లి నుండి పీలేరు మీదుగా చెన్నైకి అక్రమంగా ఎర్రచందనాన్ని రవాణా చేయడాన్ని చేస్తుండగా శివరామపురం రేగల్లు ఉల్లిగట్ల మీదుగా వస్తున్నాడా అని ముందుగానే తమ సిబ్బందిని ఆ ప్రాంతంలో నిఘా ఉంచామని తెలిపారు తమ సిబ్బందిని చూసి కారు డ్రైవర్ని గమనించి తాము తమ సిబ్బంది కారును వెంబడించి కందూరు వద్ద ఆపగా అక్కడ కారు డ్రైవర్ చీకట్లో కారును ఆపి పారిపోయినాడు అని తెలిపారు సదరు కారులో తనిఖీ చేయగా ఐదు ఎర్రచందనపు దొంగలు వాటి బరువు 149 కేజీలగాను కారుతో సహా ఎర్రచందనం విలువ ఎనిమిది లక్షలు ఉంటుందని అంచనా వేస్తామని తెలిపారు ఈ దాడిలో ఈఆర్ఓ, ఎన్. వెంకటరమణ, ఎఫ్ఎస్ వి. ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్ ప్రభు తేజ,డ్రైవర్ వెంకటేష్ తతితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభంజనం ఖాయం :గౌనివారి విజయకుమార్ గౌడ్

విశాలాంధ్ర-రామసముద్రం :ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని రామ సముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ తెలిపారు గురువారం రామసముద్రంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు నమోదు చేయించారు ఇప్పటివరకు మండలంలో 5000 కుటుంబాలు గ్యారెంటీ పథకాల కోసం నమోదు చేసుకున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాప ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలుసిద్ధంగా ఉన్నారని తెలిపారు ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తు చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని పేర్కొన్నారు స్వర్ణాంధ్రప్రదేశ్ ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు ప్రజలు గ్యారెంటీ పథకాలు నమోదు చేసుకునేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్ను మండల తెలుగు యువతఅధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకటరమణ శ్రీనాథ్ రెడ్డి జావిద్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో మరో మరో ఆశీర్వదించండి

సమస్యల పరిష్కారానికి గడపగడప ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడప కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు చింతల రామ చంద్రారెడ్డి గురువారం గుర్రం కొండ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ హరిజనవాడ, ల లో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఎంత చేరింది . వాలంటీర్ల ద్వారా చదివి వినిపించారు అలాగే అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకురావడంతో .అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి ఆదేశించారు ఈ కార్య క్రమంలో జడ్పిటిసి సమీన్ ముక్తియార్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అప్పల. ఆర్ బి కె చైర్మన్ జయచంద్రారెడ్డి, గుర్రంకొండ మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్, సుధీర్ రెడ్డి ఎంపీటీసీ కదిరుల్ల, ఎల్వి రమణ, ప్రకాష్ రెడ్డి, నాగేంద్ర, సాంబశివారెడ్డి నల్లకాసుల శేఖర్, రెడ్డమ్మ కొండ చైర్మన్ నరసింహారెడ్డి వైసీపీ కరుణాకర్ నాయకులు శ్రీనివాసులు నాయన శివశంకర్ రాజగోపాల్ ఎంపీడీవో వెంకటేశులు అధికారులు ప్రజాపతి పాల్గొన్నారు.

28న బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్:తిరుపతిలో ఈనెల 28న 32వ అఖిల భారత స్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సీతార్కి శేషగిరిరావు తెలిపారు.గురువారం స్థానిక జ్ఞానోదయ పాఠశాలలో వివాహ పరిచయవేదిక కరపత్రాలను ఆవిష్కరించారు. తిరుపతిలోని హరేకృష్ణ మందిరం ఎదురుగా వినాయకనగర్ కార్యక్రమం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ప్రసాదరావు, శేషగిరిరావు, కోదండరామయ్య, నాగభూషణరావు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9440271154,9440133703ను సంప్రదించాలన్నారు.

ఆదిత్య కళాశాలలో మైక్రో ఇండస్ట్రియల్ పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి : సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజ నీరింగ్ కళాశాలలో ఇండస్ట్రియల్ ఎనర్జీ సిస్టమ్స్ గురించి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇండస్ట్రియల్ టెక్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ ఎం. పార్థసారథి ఇండస్ట్రియల్ ఎనర్జీ గురించి ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు ఎలా ఉన్నాయి ఇండస్ట్రియల్ ఎనర్జీ గురించి ఎలా ఉద్యోగం సంపాదించాలో విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సతీష్ బాబు విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రస్తుత సమాజంలో ఉద్యోగ అవకాశాలు ఎలా ఉన్నాయో మరియు ఇండస్ట్రియల్ ఎనర్జీ గురించి వివరించారు. ఈ వర్క్ షాప్ లో డాక్టర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి హెడ్ ఆఫ ఈ ఈ ఈ, డాక్టర్ కె. వి. వరప్రసాద్ హెడ్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ ఎనర్జీ గురించి వివరించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో సంక్రాంతి ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయంలోని అధ్యాపకులు, విద్యార్థు లు రంగవల్లులతో అలరించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వైస్ చాన్సలర్ బి. ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్ర నాథ్ రెడ్డి హాజరై ప్రారంభిం చారు. భోగిమంటలు వెలిగించి, సంక్రాంతి లక్ష్మికి పూజలు నిర్వహించి పండుగను ఆహ్వానించారు. ఈ సందర్భం గా వీసీ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైదన్నారు. అనంత రం సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరిం టెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 80 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మునిసిపాలిటీ 10 వ వార్డు కు చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశంపార్టీ లో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక 10 వార్డు కు చెందిన చంద్రాయుడు వారి అనుచర వర్గం సుమారు 80 కుటుంబాల వారు వైకాపా నుండి తెదేపా లో మైదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ మాపై నమ్మకం తో పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల సముచిత స్థానం ఇస్తానని అందరితో కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని కోరడమైనది. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు,10 వ వార్డు కౌన్సిలర్ సుబ్బారెడ్డి, జనసేన ఇన్ ఛార్జ్ పందిటి మల్హోత్రా తెదేపా సీనియర్ నాయకులు ధనపాల జగన్,బియన్ శ్రీనివాసులు, ఏపీ రవీంద్ర, బిపి సుధ,పాల మాబు,సుధాకర్ రెడ్డి, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

రమణను కలిసిన అతికారి దినేష్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట ప్రముఖులు గీతాంజలి సంస్థల అధినేత గీతాంజలి రమణని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసిన జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ మరియు జనసేన పార్టీ నాయకులు అతికారికి కృష్ణ తన నివాసానికి విచ్చేసిన వారికి ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భం గా గీతాంజలి రమణకు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహకరించి శాలువాతో సత్కరించారు. పలు రాజకీయ అంశాలపైన చర్చించి రాబోయే ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతు కోరడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యకమంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

ఎస్ఈబీ అధికారులపై ఎమ్మెల్యే రాచమల్లు ఫైర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో సామాన్య ప్రజలపై అనవసర కేసులతో వేధింపులకు ఎస్ఈబి అధికారులు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫైర్ అయ్యారు. గురువారం ఎస్ఈబి కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడంలో విఫలం చెందిన అధికారులు సామాన్య ప్రజలపై కేసులు పెట్టడం సరికాదన్నారు. పట్టణంలో అక్రమ మద్యం విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారులు అవినీతి మత్తులో తూగుతున్నారన్న అనుమానం వ్యక్తం చేశారు. పట్టణంలో అక్రమ మద్యాన్ని అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటే తాను ప్రోత్సహిస్తానని కానీ సామాన్యులపై కేసులతో వేధింపుల గురిచేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా నేరుగా ప్రజల ఖాతాలలో నగదు జమ చేస్తున్న క్రమంలో ఎలాంటి అవినీతి లంచగొండితనానికి తావులేదన్నారు. పరోక్షంగా అమలు చేస్తున్న మద్యం విధానంలో అధికారుల అవినీతి వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రహ్మోత్సవాల నాటికి పనులు పూర్తి చేయాలి

టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : 2024లో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల నాటికి రామాలయ పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక వద్ద జరుగుతున్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, టీటీడీ సివిల్ అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. గురువారం ఆయన ఒంటిమిట్ట మండలంలో రామాలయ అభివృద్ధి ప్రాంతంలో జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి సివిల్ అధికారులకు మీకు ఏం కావాలన్నా పరిశీలించి పనులు చేయించుకోవాలని అలాగే అక్కడ ఏం అవసరమైన గ్రీనరీని కూడా డీఎఫ్ఓతో సలహా తీసుకొని పచ్చదనం పెంచాలని సూచించారు. ముందుగా రామతీర్థాన్ని ఆయన పరిశీలించి మండపాన్ని ముందు శుభ్రం చేసి ఆకర్షనీయంగా పర్యాటకులకు ఆకర్షనీయంగా కనిపించేందు కు చర్యలు తీసుకోవాలని రామతీర్థంను పరిసర ప్రాంతాలను గ్రీనరీతో పాటు చెట్లు, మెరుగైన సేవలు, బాత్రూమ్లు, లెట్రిన్లు కట్టించి శుభ్రంగా ఉంచాలని ఆయన టీటీడీ సివిల్ అధికారులకు తెలిపారు. పారువేట కొండ నాగతిప్పలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. సంక్రాంతి పండుగ రోజు సీతారామ లక్ష్మణులతో కోదండరామస్వామి పారువేటకు వెళతారని ఆ ప్రాంతాన్ని కూడా అభివృద్ధికి శ్రీకారం చుట్టారని మెరుగైన పనులు చేశారని ఇంకా అక్కడ లైటింగ్, చెట్ల పెంపకం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఆ గ్రీనరీకి నీటి సౌకర్యం కల్పించాల న్నారు. కల్యాణవేదికలో జరుగుతున్న జాంబవంతుని విగ్రహం కూడా పరిశీలించి జాంబవంతుని విగ్రహం పనుల అవసరం ఆడ కూడా చెట్లు పెంపకం చేయాలని వేసవి కాలంలో ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతా యని తద్వారా ఈ ప్రాంతం చల్లదనంగా ఉండేందుకు అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కోసం మరుగుదొడ్లను కూడా ఇప్పుడు ఉండే విధంగా కాకుండా మెరుగైన చర్యలు తీసుకొని మరుగుదొడ్లను పూర్తి చేయాలని సూచించారు. అలాగే అన్నప్రసాద క్యాంటీన్ను కూడా క్యూ లైన్లు, అన్నప్రసాదం ఏర్పాటుకు పర్మనెంట్ భవనాలను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన తెలిపారు. అలాగే నర్వకాటపల్లె నుంచి ఒంటి మిట్టకు వచ్చే రహదారులను ఆయన పరిశీలించి స్థానిక ఆర్డీఓ, ఎంఆర్ఓతో చర్చించి వారికి రహదారి వచ్చే విధంగా ఏర్పాటు చేసి కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కల్యాణవేదిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి త్వరగా ఫ్లోరింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన కోదండరామాలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ అధికారులు, వేదపండితులతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేదపండితులు ఆయనకు దుశ్శాలువతో గజమాలతో స్వాగతం పలికి రామాలయ చరిత్ర క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, అటవీ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

రెడ్డీస్ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రులకు భరోసా భీమా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రవాసీ భారతీయ దివస్ రోజు కువైట్ రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సుమారు 500 మందికి పైగా ఏపీ ఎన్ఆర్టిఎస్ ప్రవాసాంధ్ర భరోసా భీమా, ఏపీ ప్రభుత్వం కల్పించిన 50 శాతం రాయితీ పురస్కరించుకుని, కుల మతాలకు అతీతంగా మిగిలిన రూ. 275 ప్రతి ఒక్కరికీ ఉచితంగా హవెల్లి ప్రాంతంలో ఉన్న షాబ్ పార్క్ లో నమోదు చేయడం జరిగింది అని కువైట్ రెడ్డీస్ సంఘం అధ్యక్షులు నాయని మహేష్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ముమ్మడి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాయని మహేష్ రెడ్డి మాట్లాడుతూ కువైట్ రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈనెల 9 తేదీన ప్రవాసీ భారతీయ దివస్ రోజు కంపెనీలో హెల్పర్ పని చేసే వాళ్ళు ఇంట్లో పని చేసే హౌస్ మెయిడ్, డ్రైవర్, తక్కువ జీతం ఉన్న వారిని గుర్తించి ప్రవాసాంధ్రుల కుటుంబ సభ్యులకు భరోసాల ఉన్న ప్రవాసాంధ్ర భీమా కుల,మతాల కు అతీతంగా నమోదు చేయడం జరిగిందన్నారు. గల్ఫ్లో ఉన్న ఏపీ ఎన్ఆర్పిఎస్ కో ఆర్డినేటర్స్ ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరించడం అనునిత్యం అందుబాటులో ఉంటారని తెలుపుతూ ప్రవాసాంధ్ర భరోసా భీమా ఈనెల 15 తేదీన న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ తో అగ్రిమెంట్ పూర్తి అవుతున్నందున కొత్త అగ్రిమెంట్ లో ప్రీమియం 550 రూపాయల కన్నా ఎక్కువ మరియు ఇప్పుడు లభిస్తున్న ప్రయోజనాలు తగ్గ వచ్చు అనే ఉద్దేశంతో ప్రవాసాంధ్రులకు ప్రోత్సాహకరంగా ఏపీ ప్రభుత్వం భీమా ప్రీమియం 550 రూపాయల నుంచి సగం తగ్గించి 275 రూపాయలు చేశారు. కావున ఈ అవకాశం ఈనెల 14 వరకు ఈ శుక్రవారం హవెళ్ళి లో ఉన్న ఆర్. ఆర్. స్పైసి హోటల్ దగ్గర ఉదయం 10 నుండి రాత్రి 10 గం:ల వరకు ఉచితంగా భీమా నమోదు చేయబడును అని తెలిపారు. ఇంత మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి కి, ఏపీ ఎన్ఆర్టిఎస్ అధ్యక్షులు మేడపాటి వెంకట్ కి. డైరెక్టర్ ఇలియాస్ కి, ముఖ్యంగా ఉచితంగా భీమా నమోదు కార్యక్రమానికి సహకరించిన వైసిపి కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి కి రెడ్డీస్ అసోసియేషన్ సభ్యులు మాజీ అధ్యక్షులు మన్నూరు చంద్ర శేఖర్ రెడ్డి, వీ పీ రామచంద్ర రెడ్డి, ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు వి ఏ మధుసూదన్ రెడ్డి, కొలవల మహేశ్వర రెడ్డి, అరవ వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు పులపుత్తూరు సురేష్ కుమార్ రెడ్డి, పాటూరు వాసుదేవ రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సంక్రాంతి కానుకలు

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పంచాయతీ కార్మికులకు సంక్రాతి కానుకలు అందివ్వడం జరిగిందని పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటలాడుతు సంక్రాంతి కానుక పంచాయతీ కార్మికులకు దుస్తులు, నగదు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. కార్మికులు తమ బిడ్డలాంటి వారని, బిడ్డలు బాగుంటే తల్లితండ్రులు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు. కార్మికుల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తదుపరి కార్మిక సిబ్బంది అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ షేక్ జీనత్ షఫీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఓ ఆర్ డి మరియు ఈవో ప్రసాద్ పశ్చిమ రాయలసీమ జిల్లాలో మహిళా జోనల్ ఇన్చార్జ్ మహిత ఆనంద్ వైయస్సార్సీపి స్టేట్ జనరల్ సెక్రటరీ హుమయున్ సత్యప్రియ లాడ్జి చైర్మన్ కూనం సత్యం మరియు మాజీ ఎంపీటీసీ సుధాకర్ పాల్గొన్నారు.

ఉద్యానపంట రైతులు మార్కెటింగ్ తెలుసుకోవాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని ఉద్యానవనం పండించే రైతులందరు మార్కెటింగ్ (అమ్ముకునే విధానం) తెలుసుకోవాలని రాష్ట్ర ఉద్యాన పంట సలహాదారులు పుత్తా శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం ఒంటిమిట్ట మండలంలోని చెంచుగారిపల్లె గ్రామంలో జరుగుతున్న ఉద్యాన పంటలైన చామంతి, బొప్పాయి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చామంతి ఆశాజనకంగా ఉందని అధిక దిగుబడి సాధించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రైతు టి.గురవయ్య పది ఎకరాల దోసపంటను పరిశీలించారు. అనంతరం ఆ రైతుతో మార్కెటింగ్ గురించి చర్చించారు. పోయిన నెల మీరు గోరక్‌పూర్, ఢిల్లీ మార్కెటింగ్‌లో సొంతంగా చేసుకుంటే అధిక దిగుబడులు ఉన్నాయని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. ప్రస్తుతం ధర టన్ను రూ.37వేలు ఉందని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రతి రైతు పంట పండించడం గొప్ప విషయం కాదని పంటను అమ్ముకోవడం తెలుసుకోవాలని మండలంలోని ప్రతి రైతు ఇది తెలుసుకుంటే ఆ కుటుంబం, పిల్లలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, మండల ఉద్యానవన అధికారి పి.సింధు, మండలంలోని వ్యవసాయాధికారి పి.కిరణ్ కుమార్‌రెడ్డి, ఏఈఓ విస్తరణాధికారి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ ఉద్యానవన సహాయకురాలు వి.ప్రియదర్శిని, రైతులు గురవయ్య, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని ప్రసాద్ థియేటర్ దగ్గర ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం విశాలాంధ్ర క్యాలెండర్లు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిం చడంలో పాత్రికేయులు ముందు ఉంటారని ఆయన అన్నారు. నిజాలను నిర్భయం గా రాసే దినపత్రిక విశాలాం ధ్ర పత్రిక అని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరూ టీడీపీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అలాగే అన్నమయ్య

జిల్లా రాయచోటి పట్టణంలో నిసాయి ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న రాయచోటి సబ్ డివిజన్ కార్యాలయం నందు నూతన విశాలాంధ్ర క్యాలెండర్లు గురువారం డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధుల ని ఆయన అన్నారు. మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా నూతన విశాలాంధ్ర క్యాలెండర్లు డి.ఎస్.పి రాయచోటి కార్యాలయం నందు విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ సత్యమార్గంలో నడుచుకోవాలని ఆయన అన్నారు.

కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ మరియు చైతల్య అధ్య ర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య సహకా రంతో మార్కెట్ యార్డ్ నందు కన్నుల పండుగలా సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు, మరియు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యస్‌బి అంజాద్ బాషా పాల్గొని బోగి మంటలు వేసి ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన తెలుపుతూ తెలుగు సంప్రదాయం ఉట్టి పడేలా సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసిన సంపత్, చైతల్యలను అభినందించి రాష్ట్ర ప్రజలందరికి ముందస్తుగా సంక్రాంతి శుభాకాం క్షలు తెలిపి ఈ సంక్రాంతి పాడి పంటలతో సుఖ సంతోషా లతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించా రు. ముగ్గుల పోటీల లో ప్రథమ బహుమతి జ్యోతి రత్నమ్మ, ద్వితీయ గౌరీ బహుమతి తృతీయ లిఖిత బహుమ తిలు పొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, తోట కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, జహీర్, షఫీ, గంగరాజు, మహిళా నాయకురాళ్లు, పాల్గొన్నారు.

రేపు దూదేకుల కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర -కడప : ఇటీవల నూర్ బాష్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఓం రసూల్‌ను శనివారం ఘనంగా సన్మానించనున్నట్లు నూర్ భాష్ దూదేకుల భవన కమిటీ, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఓబులేసు ఆయిల్ మిల్లు, అజ్మతుల్లా, లింగమూర్తి, శ్రీను, గోవిందు నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

మధ్యాహ్నం భోజనం కార్మికులకు..

కనీస వేతనాలు చెల్లించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి పిలుపులో భాగంగా గురువారం కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. జిల్లా అధ్యక్షుడు జి. వేణుగోపాల్. మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారు. వీరికి ఇప్పటికీ సరైన గుర్తింపు లేదని, ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ ఛార్జీలు పెంచలేదు. చాలీచాలని మెస్చార్జీలతో ఏజెన్సీలను నడపలేక పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత సంవత్సరం జూలై నుండి ఇప్పటివరకు మూడుసార్లు మెనూ రాష్ట్ర ప్రభుత్వం మారుస్తూ ఉంది. జగనన్న గోరుముద్ద పథకంలో ఎప్పటి కప్పుడు కొత్త మెనూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల మధ్యాహ్నం కార్మికుల మీద విపరీతమైన భారం పడుతున్న దని, మరికొన్ని చోట్ల తీవ్రమైన రాజకీయ ఒత్తిడిలకు గురిచేస్తూ తొలగింపునకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాగి జావ ప్రవేశపెడు తుందని పెట్టడం మంచిదే కానీ దీని అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి. దీనివల్ల కార్మికులపై అధిక భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి 30/- రూ మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 10,000/- రూపాయలు జీతం పెంచాలని, సబ్సిడీ కింద గ్యాస్ ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలని నాడు-నేడు రెండో విడత వంటశాలలు నిర్మించి ఇవ్వాలని, వంట సామాగ్రిని ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని వారు కోరారు. కార్మికులకు ఎటువంటి భద్రతా లేని కారణంగా వీళ్లకి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత నాలుగు నెలల నుండి పెండింగ్లో ఉన్న జీతాలు మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. ఏపీ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి సులోచనమ్మ, జిల్లా అధ్యక్షురాలు కామాక్షమ్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ, జిల్లా డిప్యూటీ సెక్రటరీ వి.మోహన్, కార్మికులు శంకరన్న, గురుదేవి, వెంకటలక్ష్మి, వెంకట సుబ్బయ్య, రియాజ్, లక్ష్మీపార్వతి, సులోచన పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలో అభివృద్ధి పనులలో జరుగుతున్న జాప్యంపై కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణు ప్రీతంరెడ్డి తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. గత మూడు మాసాల నుంచి రోడ్ల వెడల్పులో భాగంగా వ్యాపారస్తులు తీవ్రంగా అన్యాయమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని లేనిపక్షంలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన వెల్లడించారు. గురువారం నగరంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. డిసెంబర్‌లో సీఎం జగన్ రాకముందు రాత్రింబవళ్లు పనిచేసిన అధికారులు ఆ తరువాత పనుల్లో వేగం తగ్గించి నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని విమర్శించారు. దీని వలన అద్దె రూముల్లో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు అద్దె, కరెంటు బిల్లు, వర్కర్లకు జీతాలు ఇచ్చుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పండగ సీజన్‌లో వ్యాపారాలు పూర్తిగా నష్టపోయామని లబోదిబోమంటూ అల్లాడుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారన్నా రు. జగన్ పర్యటన ముగించి రెండు వారాలు కావస్తున్నా పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఇప్పటికైనా వ్యాపారుల బాగోగులను, ప్రజల ట్రాఫిక్‌కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పఠాన్ మహ్మద్ అలీఖాన్, నాయకులు రహమతుల్లా ఖాన్, కోటపాటి లక్షుమయ్య, పాలగిరి శివ, హబీబ్, కోవూరి శ్రీనివాసులు, చిన్నకుళాయప్ప, లావణ్య, వెంకటసుబ్బమ్మ, మామిళ్ల బాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక ఎదుగుదలే చంద్రబాబు లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బడుగు, బలహీన వర్గాల ఆర్థిక ఎదుగుదలే చంద్రబాబు లక్ష్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని అశోక్ నగర్‌లో గురువారం కడప నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన నాయకులు కలిసి, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించగా, స్థానికులు వారికి బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా వారికి స్థానిక మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, రెడ్డప్ప గారి మాధవిలు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తేనే, వైసిపి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని వారు మండిపడ్డారు. మరోమారు అవకాశం ఇస్తే, ఏకంగా నివసిస్తున్న నివాసాలను కబ్జాలు చేసి, ప్రశ్నించిన బాధితులపై దాడులు చేస్తారని వారు హెచ్చరించారు. వైకాపా నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వ భూములు, ప్రైవేటు స్థలాలు కబ్జాలకు గురయ్యాయి అన్నారు. వైసిపి ప్రభుత్వం మునిగిపోయే నావ అన్నది గ్రహించే, ఆ పార్టీ నాయకులు దీపం ఉండగానే ఇండ్లు చక్క దిద్దుకోవాలని దోచు కోవడం, దాచుకోవడంలో మునిగిపోయారని వారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టిడిపి అధికారంలోకి రాగానే దాడులకు తెగబడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ముందుగా టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేసి వాటి లబ్ధిని వివరించారు. అనంతరం వైసిపి మూకలదాడిలో గాయపడిన, టిడిపి కార్యకర్త హనుమంతును చలమారెడ్డి పల్లె ఆయన నివాసంలో శ్రీనివాసరెడ్డి, జనసేన సుంకర శ్రీనివాస్‌లు కలిసి పరామర్శించి, భయపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, బాబు, శివ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

14 నుంచి దర్గా ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సిద్ధవటం మండలం మాచుపల్లె గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ షా వల్లి దర్గా ఉరుసే షరాఫ్ ఉత్సవాలు ఈ నెల 14న ఆదివారం నుంచి మంగళవారం దరకు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. హజరత్ సయ్యద్ షా వల్లి దర్గా ఎంతో పురాతనమైనదని అనుకున్న కోర్కెలు తీర్చే దర్గాగా ప్రసిద్ధి చెందిందన్నారు. దర్గాకు సంబంధించిన ఉరుసు ఉత్సవం ఆదివారం రాత్రి 9 గంటలకు గంధం పూలచాదర్, పకీర్ల మేళ తాళాలతో ప్రారంభమవుతుం దన్నారు. సోమవారం రాత్రి ఉరుసు జరుగుతుం దని 16వ తేదీ మంగళ వారం తహలీల్ ఫతేహా జరుగుతుం దన్నారు. ఈ మూడు రోజులు వివిధ కార్యక్రమాలు, ఖవ్వాలి వంటి ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ప్రజలు విరివిగా పాల్గొనాలని వారు కోరారు.

సీఎం జగన్ సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ సహకారంతోనే పులివెందుల మునిసిపాలిటీకి సర్వేక్షన్ అవార్డు లభించిందని వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ లు పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును గురువారం ఢిల్లీలో మనోహర్ రెడ్డి, వరప్రసాద్ లతోపాటు కమిషనర్ నరసింహారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్లు అందుకున్నారు. వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో క్లీన్ సిటీ అవార్డు గెలుచుకోవడానికి సీఎం జగన్, కడప అవినాష్ రెడ్డిలు ప్రధాన కారణమన్నారు. పులివెందుల మునిసి పాలిటీ కి అడిగిన వెంటనే అన్ని వసతులు కల్పించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి,,పాడా అధికారి అనిల్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి పులివెందుల పట్టణంలో 22వ వార్డు కౌన్సిలరు లక్ష్మీభార్గవి చేపట్టిన సంతకాల సేకరణకు విశేష స్పందన లభించింది. భార్గవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో ఈ నెల 19వ తేదీన విజయవాడ సిటీ శృతివనంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయను న్నారన్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి తాము సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ప్రజలు కూడా స్పందించారని భార్గవి తెలిపారు.